*కష్టించినవాడికి ఫలితాన్ని అందుకునే హక్కు వుంటుంది. దానికి ధర్మగుణాన్ని జోడించడం, శ్రమ విలువనూ, మానవత్వాన్నీ అవమానించడమే!*

**ఆ యిల్లు చూడటానికి వచ్చినప్పుడే, ఇల్లెలావున్నా, ఇంటిముందరి ఆరేడడుగుల ఖాళీస్థలం చూపి ఉష మురిసిపోయింది.**

కాస్త నేలను తవ్వి, పాదులు చేసి, నాలుగు పూలమొక్కలు వేసుకుంటే యింటికెంతో అందం వస్తుందికదా అనుకుంది. తన ముచ్చటగూర్చి భర్త చంద్రమౌళికి చెప్పింది. "ఇరుకు అద్దె ప్రపంచంలో సౌందర్య దాహం" అనుకున్నా, చంద్రమౌళి ఉష ప్రతిపాదనకు సంతోషించేడు.

కాస్త తీరిక వేళల్లో, నాలుగైదు రోజులు యిద్దరూ తంటాలేవో వడ్డారు. నేల ఒక తీరుకు వచ్చింది. కొత్త మట్టీ, ఎరువూ వేస్తే తప్ప మొక్కలు ఆ నేలలో యెదిగేట్లులేవు. కనీసం యిరవై ముప్ఫయి గంపలు కావాలి. ఇంటి కెదురుగా మట్టి దిబ్బేదో రోడ్డు కవతల యెవరూ యింకా తాకకుండానే పడివుంది. ఆ పక్కగా పాల సుబ్బమ్మ కవువూ. పేడ దిబ్బా వుంది. ఆ రెండు చోట్ల నుంచి మట్టినీ. యెరువునూ తెవటమే యిబ్బంది. యెవరినైనా కూలి మనిషిని పంపమని ఉష పాల సుబ్బమ్మతో చెప్పింది. "యింత చిన్నపనికి యెవరొస్తారమ్మా" అంది పాల సుబ్బమ్మ.

పూల మొక్కల వితనాలు సిద్ధంగా వున్నాయి. పక్కింటి వాళ్ళు నాలుగు పూల మొక్కలిక్క యిస్తామన్నారు. మట్టి దిబ్బ యెదురుగ్గా వుంది. సుబ్బమ్మ కావలసిన యెరువును తీసుకెళ్ళమని చెప్పింది. తోట వేయటమే కుదిరింది కాదు.

ఆ వుదయం కిటికీ గుండా అపుడపుడూ రోడ్డులోకి చూస్తూ, అంతర్జాతీయ బాలల సంవత్సర సందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ వాళ్లు తమ కాలేజీలో యేర్పాటు చేసిన సెమినార్లో చైల్డ్ లేబర్ మీద పేపరు రాయటం కోసం చంద్రమౌళి తంటాలు పడుతున్నాడు.

చంద్రమౌళి కంతా అసంతృప్తిగా వుంది. తాను ప్రతి రోజూ యేదో వొక సందర్భంలో చూసే పిల్లలు జ్ఞాపకానికి వస్తున్నారు.

టీ బంకులో టీలందించే మురికి పిల్లలు. కాంటీన్లో కప్పులుకడిగే పగిలిన కప్పుల్లాటి క్లీనర్ల పిల్లలు. సైకిల్ షాపుల్లో యెగిరె గిరివూపిరి పీల్చుకుంటూ గాలికొట్టేవూపిరి లేని పిల్లలు. వర్కుషాపుల్లో ఆయిల్ మసీ. గ్రీజూ పూసుకొని చిన్న చేతుల్తో స్పానర్లూ. స్క్రూ డ్రైవర్లూ. పాత గుడ్డలూ పట్టుకొని అరిగిన చక్రల్లా తిరిగే పిల్లలు. దుకాణాల్లో సరుకుల పొట్లాలు కట్టే యంత్రాల్లాంటి పిల్లలు. ముగ్గురాళ్ళ గనుల్లో. చింకి తట్టల్లాంటి పిల్లలు. క్లబ్బుల్లో. బారుల్లో. లాడ్జీల్లో ఆకల కళ్ళ పిల్లలు. మనసులో మెదలుతున్నారు. రైల్వే స్టేషన్లో. బస్టాండులో. రోడ్లల్లో. గుడి గోపురాల నీడల్లో. సినిమా హాళ్ళ బొమ్మల కాంతుల్లో. యిళ్ళ ముందర, యెక్కడ పడితే దేశం తమది కాదంటూ కన్పించే ముష్టి పిల్లలు జ్ఞాపకానికి వస్తున్నారు. తన చిన్నతనంలో. తమింట్లో పేడా, కసువూ గంజూ యెత్తిన హరిజన పిల్లవాడూ, ఆ మధ్య "యెక్కండి సార్ తొక్కుతా" అని ముందుకొచ్చిన రిక్షా కుర్రవాడూ, రైలు ప్రయాణంలో కంపార్టుమెంటును పాత గుడ్డతో వూడ్చి పరిశుభ్రంచేసి, చెయ్యి చాచిన అర్భకుడూ, ప్లాట్ ఫారమ్ మీదకు విసిరే టిఫిన్ అన్నం పొట్లాలయెంగిలి పొట్లాల కోసం కళ్ళు దీపాలుచేసుకొని చూసినఆడపిల్లా బుర్రను తొలుస్తున్నారు. స్కూళ్ళకు తయారై ఏదో ఆనంద లోకాలకు వెళుతున్నా మనుకుంటూ రోజూ కన్పించే భవిష్యత్తు తెలీని పిల్లలు కళ్ళల్లో మెదులుతున్నారు. నోటు పుస్తకాల కోసం, పాఠ్య గ్రంథాలకోసం, కేకలతో బజార్నపడిన పిల్లల సమ్మెకూడా గుర్తుకొస్తోంది.

అసహనంగా రాయటం ఆపేడు.

"అమ్మయ్యా! కాస్త సద్ది వుంటే వెయ్యండి"

గేటు దగ్గర అరుస్తున్న కుర్రవాడు చంద్రమౌళికి కన్పించేడు.

వాడికి పది పండ్రెండేళ్ళు వుండవచ్చు. యేడెనిమిదేళ్ళ వాడిలాగా కన్పిస్తున్నాడు. బొడ్డు కిందికి జారిపోయిన చిరుగుల నిక్కరు తొడుక్కున్నాడు. ముందు బొత్తాములు కూడా లేనట్లుంది. చొక్కా లేదు. పక్కటెముకలు కన్పిస్తున్నాయి. చేతిలో సత్తుబోకి వుంది. గిజిగాని గూడులాంటి జుట్టు వుంది. ముఖం జిడ్డోడుతూ వుంది. సరైన తిండీ బట్టా వుంటే మామూలు సంసార్ల పిల్లవాడి లాగా నయినా కన్పించే వాడు.

చద్ది నీళ్ళ కోసం వాడు మళ్ళీ అరిచేడు.

చంద్రమౌళి మనసు చెదిరిపోయింది. అలాంటి అరుపులకు అతని మనస్తత్వ మింకా సర్దుకోలేదు. పిల్లల దరిద్రం దగ్గరగా చూసినప్పుడు, దాని నుంచీ తప్పించుకోలేనప్పుడు. దాన్ని యేం చేయాలో తోచనప్పుడు. అతని మనసు మరీ పీకుతుంది నాలుగైదు రోజులుగా ముసురు పట్టుకోవటంవల్ల, స్టేషన్ నిండా బిక్షగాళ్ళే. చంద్రమౌళి కాలేజీకి వస్తూ పోతూ చూస్తూనే వున్నాడు. ముసళ్లు. తల్లులు. పిల్లలు, తిట్లూ, రాట్లూ, యేడుపులు. కొట్లాటలు గమనిస్తూనే వున్నాడు.

---

## మూడో పేజి

కౌగిటానికి
  రెండు పేజీలైతే
జీవితానికి మూడు
  అందులో
మధ్య పేజి ఈ రోజు
అది సంకల్పం.
  చైతన్యంతో నిండి ఉంటే
మూడో పేజి
అందం; ఆనందం
మధ్యలో మొదటి పేజి
నెమరు వేసుకొని కూచుంటే
  వచ్చే పేజి
  మహా పేచి.

—ఎ. వి. రమణాచారి

# మీదే మీదే సమస్త దేశం

కేతు విశ్వనాథరెడ్డి




యింటి దగ్గర అరుపులు వింటూనే వున్నాడు.

ఆ కుర్రవాడు గేటు కంతల్లోంచి తొంగి చూస్తూ మళ్ళీ అరిచేడు.

"వెళ్ళు" అని మాత్రం అంటూ చంద్రమౌళి లోపలికి వెళ్ళాడు.

చంద్రమౌళి కాలేజీకి వెళ్ళటానికి తయారై బయటికి వచ్చేడు. ఆ కుర్రవాడింకా గేటులోంచి యింట్లోకి చూస్తున్నాడు. గేటుమీద చెయ్యివేసిన చంద్రమౌళిని చూసి పక్కకు తప్పుకున్నాడు. గేటుతీసి, రోడ్డుమీదికి అడుగువేస్తూ, వాడి వైపు, వాడి సత్తు బోకివైపు చూశేడు. పక్కగా నిలబడి కూటినీళ్ళల్లో నానిన మెతుకుల్ని నీళ్ళతోపాటు వాడు జుర్రుకుంటున్నాడు.

ఆ మట్టి యెరువు పని వీడికి చెప్పి, నాలుగు డబ్బులిస్తే అన్న ఆలోచన చంద్రమౌళికి కలిగింది. మనసు చివుక్కుమంది. రెండు తట్టలు మోస్తే పడిపోతాడు అని జాలిపడ్డాడు. వాడి సమస్యను పరిష్కరించటంలో తనకున్న వీలేమిటో చంద్రమౌళికి గుర్తుకొచ్చింది. అసంకల్పితంగా పది పైసల బిళ్ళ వాడి చేతిలో పెట్టాడు. దరిద్రం తరిమితే పరిగెత్తే మనిషిలాగా ముందుకు వేగంగా నడిచేడు.

దారిలో వెళ్తుంటే, అటువంటి వాళ్ళ సమస్యలకు తమయొక్కడమిక్ ప్రపంచంలో వున్న స్థానమేమిటో అన్న ఆలోచన వచ్చింది. అంతర్జాతీయ రాజకీయ వాదోప

ఆశయాలు ఆకాశంలోని చుక్కల్లాంటివి. వాటిని మనం అందుకోలేము. కానీ నడి సముద్రంలో నావికునికి దిక్సూచివలె ఈ ఆశయాల సహాయంతో మన గమ్యాన్ని చేరుకోటానికి ప్రయత్నిస్తుంటాము.

—కార్ల్ స్కర్జ్

జీవితానుభవంవల్ల నేను తెలుసుకొన్న సత్యాల్లో ఒకటి ఏమిటంటే- ఒక్క దుర్గుణమైనా లేనివాడిలో ఒక్క సద్గుణమూ వుండదు.

—లింకన్

వాదాలు తప్ప స్థానిక సమస్యల స్వరూప స్వభావాలు పట్టని రాజకీయాలు గుర్తుకొచ్చాయి. యీ గందరగోళంలో తన పరిధి కూడా కండిషన్ అయినట్లుంది. తానేదో తానున్న వూళ్లోని చైల్డ్‌లేబర్ మీద వ్యాసం తయారుచేయలేదు. తృతీయ ప్రపంచం అంకెలు, భారతదేశం అంకెలు సిద్ధం చేసుకున్నాడు. అన్నీ అంకెలే. ఆ అంకెలూ తనవి కావు.

సెమినారు ముగిసింది. స్త్రీ శిశు సంక్షేమ శాఖవాళ్ళ చిట్టాలోకి వొక కార్యక్రమం యెక్కింది. తన పేపరును నలువురూ మెచ్చుకున్నందుకు చంద్రమౌళి వుబ్బిపోలేదు. తన అనుభవం నుంచీ రాయని దానికి వుబ్బిపోవాల్సిన అవసరమేమీ అతనికి కన్పించలేదు.

సాయంకాలం ఆలస్యంగా యింటికి వచ్చాడు. యింటి ముందు తీర్చిదిద్దిన పాదులు, నాటిన మొక్కలు, చూసి చంద్రమౌళి ఆశ్చర్యపోయేడు. కూలి మనిషిని యెవరినైనా పిలిపించి ఉష అంతా చేయించిందేమోలే అనుకున్నాడు.

టీ యిస్తూ, ఉష ఆవాళ తాను చేసిన ఘనకార్యం చెప్పింది.

"పొద్దున మీరు పది పైసలిచ్చినారటనే ఆ కుర్రవాడే చేశాడు యిదంతా. యేదో పల్లెటూరట! పాపం ముప్ఫయి తట్టల దాకా మోసి తెచ్చాడు మట్టీ యెరువూ. ఇంతకు ముందే వెళ్లాడు. అబ్బ నీళ్ల తోడి తోడి నా రెక్కలు విరిగాయి."

"అంత చిన్నపిల్లవానితో పనిచేయించుకోవడం అన్యాయంగా కన్పించలా?"

తనను మెచ్చుకుంటాడనుకున్న భర్త ఆ ప్రశ్న వేసే వేళకు ఉష నిరుత్సాహపడింది. నలువురూ అన్నట్లే అంది:

"కన్పిస్తే? ఆ అన్యాయం లేకుండానే లోకం జరుగుతోందా?"

"ఆ అన్యాయం లేకుండానే లోకం జరగవచ్చు. అందుకు కొన్ని నిజాలు తెలుసుకోవాలి. ఆ దిశగాపోతే చాలా దూరం పోవచ్చు."

"ఏ దిశగా?"

"ముందు వాడి కేమిచ్చావో చెప్పు."

"ఎవరైనా బండ్లిస్తారేమిటి? పొద్దున మిగిలిన అన్నం పెట్టాను, మా తమ్ముని పాత స్లాకేదో పెట్టెలో పొరపాటున పడి వుంటే యిచ్చి పంపాను. కళ్ళకద్దుకొని మరీ వెళ్ళాడు. యీ రోజుల్లో ఆ మాత్రం దొరకడమే ఘనం. నాలుగిళ్ళు తిరిగినా ఆ యమ్మా యీ యమ్మా శావనార్థాలు పెడుతూ విదిలించేది నాలుగు మెతుకులేగా?"

"కడుపు నిండా పెట్టలేదన్నమాట!"

"వాళ్ళ కడుపులు అలా లోతుకు అతుక్కుపోయి వుంటాయిగానీ, కడుపు నిండా పెట్టటం అంటే మళ్ళీ ఏ పావు బియ్యమో స్టవుమీది కెక్కించాల్సిందే."

ఉదయం తాను చూపిన వాడి ఆకారం చంద్రమౌళికి గుర్తుకొచ్చి అడిగేడు.

"పోనీ పనికి ముందైనా పెట్టావా?"

"ఇదేం క్రాసు పరీక్షరా బాబూ. ముందు పెడితే పని చేయించుకున్నట్లే. మీ వూళ్లో కూలీలకు పొలాల్లో అలాగే పెట్టేవాళ్ళా? మీకు గవర్నమెంటు ముందే జీతమిస్తున్నాదా?"

"అంత అన్యాయంగా మాట్లాడకు. అంతో యింతో డబ్బయినా యిచ్చావా?"

"యెందుకు?"

"యెందుకేమిటి? వాడితో పనిచేయించుకున్నందుకు".

"బాగుంది మీ తిక్క. నేనేదో గుండెల్లేని మనిషినైనట్లు, మీకే లోకమంతటి మీదా ప్రేమా, జాలీ వున్నట్లు".

"అలా నేను ముఖంమీద రాసుకొని తిరగలేదు. వాడు నాలుగైదు గంటలయినా పనిచేసి వుంటాడు కదా?"

"అయితే?"

"హీనంగా మూడు రూపాయల పని. అదైనా చేతిలో పెట్టక పోయ్యావా?"

వాడికిచ్చిన స్లాకుకు వొక్క చిరుగు లేదు. పాతబట్టలమ్మే చోటయితే అయిదు రూపాయ లవుతుంది. పెరికాట్ స్లాక్!"

"నువ్వేమీ అమ్మలేదుగా?"

చంద్రమౌళి ప్రశ్నల పరంపరకూ, పరిహాసానికీ ఉషకు ఉక్రోషం వచ్చింది. విసురుగా అంది;

"నాకేం ఖర్మ పట్టింది? అయినా నేనేదో తాతాలు, బిర్లాలులాదోపిడి చేసినట్లు మాట్లాడతారే?"

చంద్రమౌళి నవ్వుతూనే అన్నాడు:

"వొట్టి భాష పట్టుబడితే చాలదు."

ఉష మొండికేసి అంది:

"అదేదో సారం యీ రెండేళ్ళ మీ సావాసంలో వట్టుపడిందిగా. కష్టపడి సంపాయించుకుంటే అడుక్కోవలసిన గతి పట్టదని చెప్పాను. వాడికి రేపటి నుంచి చూడండి వాడు యిల్లిల్లూ తిరిగి అడుక్కోడు."

చంద్రమౌళి సీరియస్‌గా అన్నాడు:

"అడుక్కుంటాడు. నీలాటి వాళ్ళు పని యిచ్చినా వాడు పారిపోతాడు. అది నువ్వూ గ్రహించగలవు, కాస్త ఆలోచిస్తే."

"ఎందుకూ? పొగరా? యింటింటి కూడు తిని వాళ్లకొవ్వా? అవున్లే ఈ జాతే అంత!"



# సముద్రంపై సానుభూతి

ముసలి సముద్రపు
ముడతలుపడ్డ చర్మం వెనుక
ఎద ఎంత లోతుందో
ఎన్ని యుగాల అనుభవాల్ని
ఎంత గుప్తంగా దాచుకుందో
ఎవరికి తెలుసు?

ఆకాశంవైపు చాచిన హస్తాల్లో
అర్థంకాని నిత్య ఘోషలో
ఎన్ని కోరికలు సుప్తంగా ఉన్నాయో
సాంద్రతరమయ్యే బాధా లవణాన్ని
బడబానలంలాగా
ఎన్నేళ్లై తనలో పెంచుకుంటూందో
ఎవరికి తెలుసు?

నిత్య వంచనలన్నీ వంచలనాన్నీ
అదుపులో పెట్టుకుంటూ
నురుగు నవ్వుల్ని ప్రదర్శిస్తూ
ఎన్నాళ్లైౖ ఓర్పుఓడల్ని
మూపున మోస్తూందో
ఎవరికి తెలుసు?

ప్రేమతో వంగి, చుంబించే అంబరానికి
రోజుకోసారి సూర్యచంద్రుల్ని కని
అందిస్తూ
పగటికీ రేయికీ సంధ్యవేళ సంధిచేస్తూ
తారల వెలుగు జిలుగులు ప్రతిబింబిస్తూ
ఎన్నేళ్లై ఈ ప్రపంచానికి
నిస్వార్థ సేవ చేస్తూందో
ఎవరికి తెలుసు?

బీచి చెంపల ఇసుక ఎడారుల్లో
ఎన్ని కన్నీళ్ళు ఇంకిపోయాయో
వెన్నెల వేళల్లో ఎన్ని ఓడల వాదలు
తనపై నడచి వెళ్ళిపోయాయో
తనపైనా లోనా ఎన్ని యుద్ధాలు జరిగాయో
అన్నీ మరచిపోయి ఆదర్శమాత లాగా
ఎందుకు ఇలా నిర్లిప్తంగా నవ్వుతూందో
ఎవరికి తెలుసు?

—కె. గోదావరిశర్మ

వాదంలోంచి రేగిన మంటను ఉష ఆపుకోలేకపోయింది. చాలా చిన్న విషయమనుకున్న దానిమీద భర్త సాగదీస్తూ తనతో వాగ్వివాదానికి దిగాడని ఆమెకు అవమానంగా వుంది.

చంద్రమౌళికి తిక్క రేగింది. తమాయించుకున్నా, తన దారేదో తప్పిపోయినట్లు గుర్తించాడు. నచ్చ చెప్పే ధోరణికి దిగేడు।

"మధ్యన వాడి జాతేం చేసింది?.... అది కాదు ఉషా ననేది. నువ్వూ నేనే యీ సమస్యను పరిష్కరించలేం. పరిష్కరించే రోజులు వచ్చేందుకయినా తగిన మనస్తత్వాన్ని మనంరూపొందించుకుంటే చాలు. కథ చాలా దూరం నడుస్తుంది. పిల్ల వెధవ కాబట్టి యింత అన్నం వేసి, వొక పాత శ్లాకిచ్చి నా బుగ్గంటలకు పైనే పని చేయించుకున్నావు. ఏ పెద్ద వాళ్ళో పిలిస్తే వ్యవహారం యిలా వుండదని నీకు తెలుసు. నువ్వేదో న్యాయంగా వ్యవహరించినట్లు వంచించుకోవటం బాగులేదు. కాళ్ళ ముందరి చూపు మానేసి ఆలోచించు నీకే తెలుస్తుంది."

ఉష ప్రత్యుత్తర మివ్వలేదు. భర్త తత్వం తెలిసినా, ఈ విషయంలో ఆమె చాలా నొచ్చుకుంది. మౌనంగా యేదో నవల చేత బట్టుకుంది. ఆ ప్రపంచంలో ఆమెకు ఈ రకం అనుభవాలూ కన్పించలేదు. వాదనలూ చెవుల్ని బద్దలు కొట్టలేదు; బాధలూ మనసును నొప్పించలేదు.

చంద్రమౌళి చిరాకుగా ఏదో పుస్తకం తిరగేశాడు. తన 'చైల్డ్ లేబర్' పేపరు వెంటాడుతూనే వుంది. రేపు వాడు కన్పిస్తే వాడి చేతిలో మూడు రూపాయలు పెట్టాలి అనుకున్నాడు.

మరుసటిరోజువుదయం నిన్నటిఆకారంతోనే కూటినీళ్ళు జుర్రుకుంటూ, ఆ పిల్లవాడు గేటు ముందర నిలబడి "అమ్మయ్యా కూటి నీళ్ళుంటే పొయ్యమ్మా," అని అరిచేడు.

ఆ సమయంలో చంద్రమౌళి బయట పేపరు చదువుతున్నాడు. ఉష అప్పుడే కూరగాయలు తీసుకొని లోపలికెళ్ళబోతున్నదల్లా ఆగింది. భర్తను కుతూహలంగా చూసింది.

"లోపలి కిట్లా రారా బాబూ" అని చంద్రమౌళి పిలిచేడు.

అంతే, వాడు వొక్క క్షణం అక్కడ నిలవకుండా జారుకున్నాడు. చంద్రమౌళి గేటు వరకు వచ్చి "యిదిగో డబ్బిస్తా రారా" అన్నాడు.

ఏదో మోసగించి నవ్వుతూ వచ్చే క్రూర జంతువు మీది కొస్తున్నట్లు వాడు రోడ్డంటే అదే పరుగు! ఒక్కసారి వెనక్కి చూశేడు!! అంతే!

చంద్రమౌళికి వాడి ధోరణి చూసి నవ్వొచ్చింది. అంతలోనే మనసులోని గుంజాటనకు తట్టుకోలేక భార్యతో అన్నాడు;

"చూశావుకదా ఉషా! మనం చూపే పనంటే యేమిటో వాడి కర్థమయింది. పనికుండే విలువేదో తెలియకుండాచేసే శక్తి యేదంటావు? తెలిసీ తెలియని యిటువంటి వాళ్ళతోనే దేశాన్ని నింపటం ఏ ధర్మమంటారు?"

నిన్న తనిచ్చిన శ్లాకయినా ఆ పిల్లవాడి వొంటిమీదుంటే ఉష ధర్మబుద్ధికి కొంతయినా సంతృప్తి వుండేదేమో!

